17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం 24 జనవరి 2024
పేజీలు : 10

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి23):గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులందరూ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆయన జిల్లా అధికారులతో మట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ఘనంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, మండల స్థాయి, కార్యాలయాలు, పాఠశాలల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉదయం 8:00 గంటలకే పతావిష్కరణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మిగతా 3లో

# డిటిఒ ఆఫీస్‌లో వసూళ్ల పర్వం

- ముక్కుపిండి వసూళ్లు చేస్తున్న డిటిఒ అధికారులు
- వీఆర్ఏలకు ఐడిలు ఇవ్వాలంటే చేతులు తడపాల్సిందే
- జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న ఉద్యోగులు



డిటిఓ కార్యాలయం.

వికారాబాద్ , మేజర్ న్యూస్ (జనవరి 23): వికారాబాద్ జిల్లా ఖజానా ఖార్యాలయంలో గత కొంత కాలం నుండి ఆ కార్యాలయంలో యథేచ్ఛగా వివిధ డిపార్ట్‌మెంట్‌కు సంబందించిన ఉద్యోగుల నుండి వసూళ్లు చేస్తున్నారు. ఈ వ్యవహారం ఎన్నో రోజుల నుండి దూర్జాగా కొనసా గుతు న్నప్పటికి ఇప్పటి వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. మిగతా 3లో

## వాడి వేడిగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల

# సర్వ సర్వసభ్య సమావేశం

- మీసేవా సెంటర్ల అక్రమ వసూళ్ల పై నిఘా పెట్టాలి
- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా వాటర్ వర్క్స్ అధికారులు చర్యలు చేపట్టాలి
- నిర్ణీత సమయంలో తప్ప విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి
- మండలంలో ప్రభుత్వ మిగులు భూముల నిగ్గు తేల్చాలని ఆదేశం
- చెరువులు, కుంటల కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- సమావేశానికి హాజరు కాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- ఉపాధి హామీతో పేదలకు పని కల్పించే బాధ్యత అధికారులదే
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ 23 :

హయత్ నగర్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుర్ర రేఖమహేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వ సభ్య సమావేశం మంగళవారం వాడి వేడిగా జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిదిగా హాజరైయ్యారు. ప్రజా సమస్యల ప్రస్తావన...మీ సేవా సెంటర్లలో అధనపు వసూళ్లను నియంత్రించాలని పలువురు సభ్యులు సభ దృష్టికి తెచ్చారు. గ్రామాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లోఓల్టేజి సమస్యన, అరికట్టి లూజ్ వైర్లనను సవరించి కరెంటు అంతరాయని నివారించాలని పలువురు కోరారు. కృష్ణావాటర్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వాటర్ వర్క్స్ అధికారులను పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. భారీ వర్షాలతో గ్రామాల్లో తెగిని చెరువులు, కుంటలకు మరమ్మత్తులు చేపట్టాలని అధికారును ఎన్ని సార్లు కోరిన స్పందించడం లేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురౌతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని పలువరు ప్రజా ప్రతినిధులు అధికారుల పై మండి పడ్డారు. మిగతా 2లో

# అభివృద్ధికి అడ్డుగా కాంగ్రెస్ ప్రభుత్వం



- నిధులు విడుదల చేయాలని డిమాండ్
- జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం
- పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి
- అధికారులకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి23):మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుగా నిలుస్తుందని,గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 175 కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మంజూరు చేస్తే,ప్రస్తుత ప్రభుత్వం నిలిపివేయటం సరైన పద్ధతి కాదని, వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిగతా 2లో

# అర్ధరాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలు

- మట్టి రవాణాతో కోట్లు గడిస్తున్న అక్రమార్కులు
- ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు : శైలజ, మండల తహసీల్దార్



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23) : పైసా పెట్టుబడి పెట్టిన అవసరం లేదు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు పొందాల్సిన పని లేదు. మిగతా 3లో

## వాడి వేడిగా అబ్దుల్లాపూర్‌మెట్ మండల

# సర్వ సర్వసభ్య సమావేశం



**మొదటిపేజీ తరువాయి...**
బండరావిరాల గ్రామంలోని మైనింగ్ జోన్‌లో చెరువులు, కుంటలను అన్యాక్రాంతం చేసిన క్రషర్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. గ్రామ శివార్లలో గుట్టుచప్పుడు కాకుండా కంపెనీలు పారబోస్తున్న రసాయనాలతో భూవాతావరణం నాశనం కావడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు సభలో ఆవేదన వ్యక్తం చేశారు. వీటి పైన నిఘా ఏర్పాటు చేసి ప్రజారోగ్యాన్ని కాపాడాలని పలువురు సభలో విన్నవించారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. రోజుల్లో అయ్యే పనులను సైతం నెలలు గడిచిన చేయటం లేదని వాపోయారు.

ప్రజా సమస్యలు విస్మరిస్తే వేటు తప్పదు...ఎమ్మెల్యే

మండలంలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల పనితీరు పై ఎమ్మెల్యే మండిపడ్డారు. సమాచారం ఉన్న సమావేశానికి రాని అధికారుల పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. విధుల్లో అధికారులు అలసత్వం వహిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. మీ సేవా సెంటర్ల పై రెవెన్యూ అధికారులు నిఘా పెట్టి అదనపు వసూళ్లకు పాల్పడుతున్న సెంటర్లను సీజ్ చేసి యజమాని లైసెన్స్ రద్దు చేసి కొత్త వారికి కెటాయించాలని సూచించారు. గ్రామాల్లో ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ కోతలు చేయకుండా నిర్ణిత సమంలో నిలిపివేసి మరమ్మత్తులు, నూతన కనెక్షన్ల ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన విద్యుత్ పరికరాల ఏర్పాటు పై అవసరమైతే ఎస్ఈతో మాట్లాడుతానని తెలిపారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ఇప్పటి నుంచే వాటర్ వర్క్స్ అధికారులు ప్రణాళికలు రూపొందిచుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి సరిపడా నీటి సరఫరా అయ్యేలా సంబంధిత అధికారితో మాట్లాడుతానన్నారు. మండలంలో కబ్జాలకు గురైన చెరువులు, కుంటల లెక్క తేల్చి కబ్జాదారుల పై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను అదేశించారు అలాగే కబ్జాల్లో ఉన్న ప్రభుత్వ భూములను వెలికి తీస్తే వాటిని గ్రామాల్లో అర్హులైన పేదలకు పంచేలా చర్యలు తీసుకుంటామన్నారు. భారీ వర్షాలతో మండలంలో తెగిన చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు రెండు రోజుల్లో సందర్శించి వాటి పరిస్థితి పై పూర్తి నివేదిక ఇస్తే సాధ్యమైనంత త్వరగా వాటిని పునరుద్ధరిస్తామన్నారు. మైనింగ్ జోన్‌లో చెరువుల కబ్జాకు పాల్పిడిన క్రషర్ యాజమాన్యాల లైసెన్స్‌లు రద్దు చేసేలా చూస్తామన్నారు. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు పని చేసిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనకాడవద్దన్నారు.

ఉపాధి హామీ అమలు తీరుపై ఎమ్మెల్యే మండి పడ్డారు. గ్రామాల్లో పనులు సృష్టించి పేదలకు పనులు కల్పించే భాద్యత అధికారులదే అన్నారు. ప్రభుత్వం ఉన్నదే ప్రజల కోసం అని అలాంటప్పుడు అధికారులు సరిగ్గా పని చేయకపోతే చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీడీఓ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

అనంతరం జనవరి 31తో పదవి కాలం ముగుస్తున్న సర్పంచ్‌లను మండల అధికారులు పూల మాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బింగి దేవాదాస్ గౌడ్, వైస్ ఎంపీపీ కొలను శ్రీధర్ రెడ్డి, ఎంపీడీఓ మమతాభాయ్, తహశీల్దార్ రవీందర్ దత్తు, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అడ్డుగా కాంగ్రెస్ ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి...** జల్ పల్లి మున్సిపాలిటీ లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో 45 కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన పనులు జరుగుతున్నాయని వాటిని శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 25 కోట్ల నిధులు జల్ పల్లి మున్సిపాలిటీకి మంజూరు చేస్తే వాటిని నిలిపివేశారని, ఈ మున్సిపాలిటీ పరిధిలో పూర్తిగా పేదవారు నివసిస్తుంటారని, కనీస సౌకర్యాల కల్పన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని, ఈ ప్రాంత ప్రజలపై అభిమానం ఉంటేనే ఆ నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సమస్య పరిష్కారానికి రిజర్వాయర్లు, వాటర్ లైన్లు వేస్తున్నట్లు వాటి పురోగతిపై సమీక్షించారు. అవసరం ఉన్న దగ్గర బోర్ల రిపేర్లు కూడా చేపట్టాలన్నారు. మున్సిపల్ పరిధిలో అధికారులు ప్రజా పాలన దరఖాస్తులపై దృష్టి పెట్టడంతో కాలనీలో చెత్తాచెదారం నిండిపోయిందని, వీటి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు, కౌన్సిలర్ల సహకారంతో స్వచ్ఛ మున్సిపాలిటీగా మార్చాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది, వైస్ చైర్మన్ ఫార్హానాజ్, కమిషనర్ ఎన్ వసంత, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్యకు పరిష్కారం చూపడంతో సంతోషం వ్యక్తం చేసిన స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : వట్టినాగులపల్లిలో రోడ్డు సమస్య పరిష్కారానికి చొరవ చూపిన చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరిలకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ.. వట్టినాగులపల్లిలో రోడ్డు సమస్య అధికంగా ఉండటంతో ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కరించారన్నారు. ఈ మేరకు కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, విష్ణు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌పై అవిశ్వాసం పెట్టడం హేయమైన చర్య

**- 16 కార్పొరేటర్లు అవిశ్వాసాన్ని వెనక్కు తీసుకోవాలి - లేకపోతే పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తప్పవు - ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాసం పెట్టిన 16 మంది కార్పొరేటర్లపై రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అవిశ్వాసం ప్రవేశపెట్టారు. అవిశ్వాసం పెట్టిన అనంతరం ఎమ్మెల్యే మొదటి సారిగా స్పందించారు. రాజేంద్రనగర్ బండ్లగూడ జాగీర్ మేయర్‌పై వచ్చిన అవిశ్వాస తీర్మాణానికి ధీటుగా ఎదుర్కొనేందుకు ఎమ్మెల్యే సమావేశాన్ని నిర్వహించారు. మేయర్‌పై అవిశ్వాసం పెడితే కార్పొరేటర్లు హీరోలవుతారని అనుకోవడం పొరపాటని, జీరోలు అవుతారని తెలిపారు. ఇందుకోసమేనా ప్రజలు ఓటు వేసి గెలిపించారా అంటూ నిలదీశారు. డబ్బులకు ఆశపడి 16 మంది కార్పొరేటర్లు ఇలా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 మంది కార్పొరేటర్లు వసూళ్లకు పాల్పడుతున్నారని మందలించినందుకా మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారని మండిపడ్డారు. తనను ఏ మాత్రం సంప్రదించకుండా ఎలా అవిశ్వాస తీర్మానం పెట్టారన్నారు. ఒక సంవత్సరంలో జరిగే ఎన్నికల కోసం ఇంత తాపత్రయం ఎందుకు అని అసహనం వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన 16 మంది కార్పొరేటర్లు గోవాలో, బొంబాయిలో జల్సాలు చేశారని, ప్రజలకు సమాధానం చెప్పకుండా అవిశ్వాస తీర్మానం ఎంత వరకు సమంజసమన్నారు. డబ్బులకు ఆశపడి అవిశ్వాస తీర్మానం పెట్టడం వల్ల ప్రజలకు అన్యాయం చేసిన వారమవుతామని అన్నారు. ఇప్పటికైనా 16 మంది కార్పొరేటర్లు మనస్సు మార్చుకొని తిరిగిరాకపోతే వారిపై పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో వాళ్లకు స్థానం దక్కకుండా చేస్తామని హెచ్చరించారు.

## లిఖిత ఎన్‌క్లేవ్‌లో దీపాల ఏర్పాటు చేసి సంబరాలు చేసుకున్న అపార్టుమెంట్‌వాసులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్‌లోని లిఖిత ఎన్‌క్లేవ్‌లో శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. అపార్టుమెంట్ వాసులు శ్రీ రామ్ నామముతో దీపాలను వెలిగించి మహా హారతి ఇచ్చారు. బాణ సంచాలు కాల్చుతూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో అపార్టుమెంట్ పాలక సభ్యులు గణేష్, ప్రవీణ్, రంజిత్, అపార్టుమెంట్ వాసులందరూ పాల్గొన్నారు.

### మల్లన్న స్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షులు కే.అశోక్‌యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్‌కుమార్, కిరణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : స్వచ్ఛ తీర్థ్ క్యాంపెనింగ్ కార్యక్రమంలో భాగంగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మమ్మ దేవాలయ పరిసరాలను నార్సింగి 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ తీర్థ్ క్యాంపెనింగ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరుగుతుందని, ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : అయోధ్యలో బాలరాముడు ప్రాణ ప్రతిష్టాపన జరిగిన సందర్భంగా సోమవారం రాత్రి విగ్నేశ్వర్ కాలనీలో శ్రీ రామచంద్రమూర్తి చిత్రపటానికి సామూహికంగా హారతులు ఇస్తున్న మహిళలు

# రూ.47 లక్షల నిధులతో పాఠశాల అభివృద్ధి

- మండలంలోనే ఆదర్శంగా నిలుస్తున్న మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల
- గతంలో ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఇప్పుడు రెట్టింపు
- గతంలో ఒక ఉపాధ్యాయుడు ఉంటే ప్రస్తుతం ఏడుగురు ఉపాధ్యాయులు
- పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత చదువును అందించడమే లక్ష్యం
- ఎస్ఎంసి చైర్మన్ దొంగల వెంకట్ రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 23) :ప్రభుత్వం అందించే నిధులు సరిపోక విద్యార్థులు అవస్థలు పడుతుంటే వారి కష్టం తన భుజాల పైన వేసుకొని ప్రభుత్వ అందించే నిధులతో పాటు స్వచ్ఛందంగా ప్రవేట్ పరిశ్రమలు, దాతల సహకారంతో మేడ్చల్ మండలంలోనే ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మేడ్చల్ మండలంలోని నూతనకల్ గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ పాఠశాలను తీర్చిదిద్దిన వైనంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. 2019 నవంబర్ కు ముందు పాఠశాల పైపెచ్చులు ఎప్పుడు ఊడి పడతాయో, వర్షం పడితే పాఠశాల తరగతి గదులే కాకుండా పాఠశాల ఆవరణలో సైతం బుర్దమయంగా మారి ఆ వర్షపు నీటిలో దోమలు ఉండి విద్యార్థులకు ఎప్పుడు ఇలాంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితిలో ఉన్న సమయంలో




30.11.2019న పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దొంగల వెంకట్ రెడ్డి గ్రామంలో గల ప్రైవేట్ పరిశ్రమలతో పాటు దాతల సహకారంతో మేడ్చల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలోనే అత్యుత్తమ ప్రభుత్వ పాఠశాలగా సకల సౌకర్యాలతో రంగురంగుల అక్షరాలతో బొమ్మలతో పాఠశాలలను పాఠశాల ప్రాంగణాన్ని ప్రైవేటు స్కూలుకు దీటుగా ఏర్పాటు చేయించాడు.

**గతంలో ఉన్న విద్యార్థుల కంటే ప్రస్తుతం రెట్టింపు**

పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా దొంగల వెంకటరెడ్డి ఎన్నిక కాకముందు పాఠశాలలో 70 మంది విద్యార్థులు చదువుకుంటుండగా ప్రస్తుతం 130 మంది నూతనకల్ గ్రామం తో పాటు గ్రామం చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి ఈ ప్రభుత్వ పాఠశాలకు వచ్చి చదువుకోవడం ఆశ్చర్యమని గతంలో ఒక ఉపాధ్యాయుడు ఉంటే ప్రస్తుతం ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారని ఇందుకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి కృషి అని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపడం విశేషం.









**ఉన్నతమైన విద్యను అందించడమే లక్ష్యం : దొంగల వెంకట్ రెడ్డి**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు అర్థవంతమైన విధంగా ఉన్నత విద్యను అందించడమే నా లక్ష్యం. గతంలో విద్య కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించక ముందు పాఠశాల పరిస్థితిని చూస్తే పాఠశాలలో విద్యాభ్యాసిస్తున్న విద్యార్థులకు ఎప్పుడు ఎలాంటి అపాయం జరుగుతుందని భావించి సహకారంతో రూ.47,81,985లతో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాను. నూతనకల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సైతం ప్రవేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దడమే ఇక నా ముందున్న లక్ష్యం.

# జడ్పీకి ప్రత్యేక నిధులు ఇవ్వండి

- స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి వినతి
- జిల్లా అభివృద్ధిపై ఇద్దరి నేతల భేటీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి23): జిల్లా పరిషత్ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు ఇప్పించాలని జడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతా మహేంధర్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్పీకర్ నివాసంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో సునీతా రెడ్డి భేటి అయ్యారు. ఈ భేటీలో జిల్లా అభివృద్ధిపై ఇద్దరి నేతలు చర్చించారు. అలాగే జిల్లా పరిషత్ భవన నిర్మాణానికి అదనపు నిధులు ఇవ్వాలని కోరారు. సీఎం జిల్లా కాబట్టి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని జడ్పీ చైర్ పర్సన్ సునీతారెడ్డి తెలిపారు. దీనికీ స్పీకర్ సానుకూలంగా స్పందించారు. జిల్లా అభివృద్ధి కోసం సీఎంను కలిసి నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మోమిన్‌పేట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరోత్తంరెడ్డి ఉన్నారు.

# డిటిఓ ఆఫీస్‌లో వసూళ్ల పర్వం

మొదటిపేజీ తరువాయి...

తాజాగా వారి వసూళ్ల పర్వం మరోసారి బట్టబయలైంది. గత తెలంగాణ ప్రభుత్వం వీఆర్ఎ వ్యవస్థను తొలగించి వారిని వివిధ శాఖల్లోకి బదిలీలు కల్పించిన సంగతి తెలిసిందే.గత కొంత కాలంగా వీఆర్ఏలు వివిధ శాఖలలో గుర్తింపు లేకుండా ఉద్యోగాలు చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారికి ఐడీలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే వారికి ఐడీలు ప్రభుత్వ గుర్తింపు కార్డును పాన్ నెంబర్‌లు జిల్లా ట్రెజరరీ కార్యాలయం అందజేస్తుంది. ఈ గుర్తింపు కార్డులకు జిల్లాలో ఉన్న సుమారు 6 వందల మంది ఉద్యోగస్తుల నుండి ఒక్కొక్కరి వద్ద 2 వేల నుండి 3 వేల వరకు వసూళ్లు చేస్తున్నారని ఉద్యోగస్తులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో రోజులుగా ధర్నాలు, నిరసనలు తెలిపి ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం నుండి ఒత్తిడి తీసుకురాగా.. ట్రెజరరీ కార్యాలయంలో మాత్రం చేతులు తడపంది ఫైల్స్ ముందుకు కదలడం లేదని మండిపడుతున్నారు. ఇది ఇలా ఉండగా గత వీఆర్ఏలకు సుమారు 6 నెలల నుండి పెండింగ్ జీతాలు రావాల్సి ఉండగా జీతాలు విడుదల విషయంలో కూడా ట్రెజరరీ అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు వారిపై అనేక ఆరోపణలు ఉన్నాయి. కలెక్టర్ కార్యాలయంలోనే అధికారులు చేతివాటం ప్రదర్శించడం గమనార్హం. ఈ విషయం జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి కూడా వెళ్లిందని సమాచారం. డబ్బులు డిమాండ్ చేస్తున్న అధికారులపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి...

కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9:00 గంటలకు పతవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, కలెక్టరేట్ లోని అన్ని శాఖల అధికారులు వారి సిబ్బందితో తప్పక కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారంగా అందరిని ఆహ్వానించాలని, ప్రాంగణంలో పారిశుద్ధ్యం, త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టాల్స్ తో పాటు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, వికారాబాద్ ఆర్డిఓ విజయకుమారి, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలు



మొదటిపేజీ తరువాయి...

లారీ, టిప్పర్లు, ట్రాక్టర్లు ఉంటే చాలు.. ఒక్క నెలలో రూ. లక్షల్లో సంపాదించవచ్చు. ఇదెలా అనుకుంటున్నారు..? అక్రమ మైనింగ్ నిర్వహిస్తే చాలు.. ఈ తతంగమంతా కూడా అర్ధరాత్రి వేలల్లోనే నిర్వహించడం, అనుమతి లేకుండా గుట్టల్లో, ప్రభుత్వ అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు జరపి రాత్రికి రాత్రే రవాణ చేస్తే చాలు ఒక్క నెలలో రూ.లక్షల్లో సంపాదించవచ్చునే మార్గాన్ని ఎంచుకున్నారు కొంత మంది అక్రమార్కులు. అర్ధరాత్రి నిర్వహించే మైనింగ్ కు రెవెన్యూ అధికారులు, పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా క్వారీలు నిర్వహించే ప్రాంతాలలో అధికారులతో ముడుపుల ఒప్పందాలు చేసుకోవడం నిరంతరాయంగా అనుమతి లేని క్వారీలలో మట్టి తవ్వి రాత్రికి రాత్రి అమ్మేయడమే లక్ష్యంగా ఎంచుకుని అక్రమార్కులు సహజ వనరులను నిలువు దోపిడీ చేస్తున్నారు. మేడ్చల్ మడలంలోని బండమదారం, గిర్మాపూర్ గ్రామాలలో గత కొన్ని నెలలుగా మట్టి అక్రమ రవాణాలో మట్టి మాఫియా తమ దందాను కొనసాగిస్తుంది. అక్రమ మట్టి తవ్వకాలను నియంత్రించాల్సిన రెవెన్యూ శాఖ అధికారులకు ఈ వ్యవహారం కత్తి మీద సాములా మారింది. మండల వ్యాప్తంగా అర్ధరాత్రి వేళల్లో అక్రమ మట్టి దందాను రెవెన్యూ శాఖ అధికారులు అరికట్ట లేని పరిస్థితి నెలకొంది. స్థానికంగా ఉన్న రెవెన్యూ శాఖ అధికారులే అక్రమ మైనింగ్ ను నియంత్రించాల్సి ఉండగా మట్టి మాఫియా ఇచ్చే నెలవారీ కాసులకు కక్కుర్తి పడి మట్టి మాఫియా అక్రమాలను అరికట్ట లేని పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.

**మట్టి రవాణాతో కోట్లు గడిస్తున్న అక్రమార్కులు :**

మేడ్చల్ మండలంలో మైనింగ్ శాఖ అధికారుల నుంచి ఇలాంటి అనుమతులు తీసుకోకుండా మట్టి వ్యాపారులు, అక్రమార్కులు సహజ వనరులను దోచుకుంటూ కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడుతున్నారు. మండలంలోని బండమాదారం, గిర్మాపూర్ గ్రామాలలో మట్టి మాఫియా విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతోంది. మండలమంతట జరిగే అక్రమ మైనింగ్ వ్యవహారమంతా మండలంలోని రెవెన్యూ అధికారుల దృష్టిలో ఉన్నప్పటికీ దీనిని పూర్తి స్థాయిలో నియంత్రించడంలో ఆ శాఖ అధికారులంతా విఫలమవుతున్నారు. అక్రమ మైనింగ్ నియంత్రించకపోవడం వెనుక ఎన్నో అంతు చిక్కని మతలబులు దాగి ఉన్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి వేళల్లో సాగుతుండగా.. మరికొన్ని ప్రాంతాలలో పగటి పూటనే మట్టి తవ్వకాలు చేపడుతూ నిరంతరాయంగా అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు.

**ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు : శైలజ, మండల తహసీల్దార్**



మేడ్చల్ మండలంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుపుతున్న వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం. నూతనకల్ గ్రామంలోని దేవుని కుంట సర్వేనెంబర్ 472లో అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన వారిపై దర్యాప్తు చేస్తున్నాం. గత వారం రోజుల క్రితం బండమాదారం గ్రామం వద్ద రెండు మట్టి టిప్పర్ లారీలపై కేసు నమోదు చేయాలని పోలీస్ శాఖకు ఫిర్యాదు చేశాం. అక్రమ మట్టి తవ్వకాలు జరిపితే 7995073749 నంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పాఠ్య పుస్తకాల పంపిణీ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 23 )ఆమనగల్లు మండలంలోని ఆకుతోటపల్లి ఉన్నత పాఠశాల, ఆమనగల్లు పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో రూపొందించిన స్కాన్ అండ్ లర్న్ పాఠ్య పుస్తకాలను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు మాట్లాడుతూ మారుతున్న డిజిటల్ ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా కార్పొరేట్ చదువులకు ధీటుగా మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను సన్నద్ధం చేయడమే లక్ష్యంగా నేటి డిజిటల్ ప్రపంచాన్ని దృ్రాష్టిలో ఉంచుకొని ఈ స్కాన్ అండ్ లర్న్ డిజిటల్ కంటెంట్ పుస్తకాలు రూపొందించడం జరిగిందనీ తెలిపారు. ప్రస్తుత టెక్నాలజీ కి తగ్గట్టు గా మన పాఠ్య పుస్తకాలలో ఉన్న సబ్జెక్టును లెస్సన్ వారిగా విబజించి ఒక్కో లెస్సన్ కి ఒక క్యూఆర్ కోడ్ రూపొందించి ఆ లెస్సన్ యొక్క మొత్తం సారాంశం అక్కడ ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేయడం ద్వారా మనకు వీడియో రూపంలో వచ్చేల పొందుపరచడం జరిగిందనీ తెలిపారు. విద్యార్థులు ఈ ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకోవాలని కోరారు.పాఠ్యాంశాన్ని వీడియో రూపంలో చూస్తూ వినడం ద్వారా సులభంగా అర్థం చేసుకొని నేర్చుకోవడానికి వీలు కలుగుతుందన్నారు. మన నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు అందరికి ఈ పాఠ్య పుస్తకాలను అందిస్తామని మా ఈ ప్రయత్నం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల్ని కార్పొరేట్ చదువులకు ధీటుగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఫౌండేషన్ సభ్యులు , తిరుపతయ్య, గొడుగు మల్లయ్య, మల్లేష్ నాయక్, తిరుపతి, కొండల్ రెడ్డి, శివ స్థానిక ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్ రాజ్

కందుకూరు, మేజర్ న్యూస్( జనవరి 23): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం బాలరాజ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు ఆర్డీవో సూరజ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నాలుగు నెలల బిల్లులు, వేతనాలు ఇవ్వవలసి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేలగా వస్తున్న ఇప్పటివరకు కార్మికులకు బిల్లులు చెల్లించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. అప్పులు చేసి పిల్లల పొట్టలు నింపుతున్న కార్మికులకు సరియైన వేతనాలు చెల్లించకుండా చాలీచాలని మెస్ చార్జీలు చెల్లించ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, బహిరంగ మార్కెట్లో కోడి గుడ్డ ధర 7.50 రూపాయలు ఉండగా ప్రభుత్వం కార్మికులకు ఐదు రూపాయలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. ఒక్కొక్క కార్మికులపై నెలకు 2 వేల నుండి 3 వేల వరకు కార్మికులపై పడుతున్న పరిస్థితిని ఆయన వాపోయారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రభుత్వం ఎనిమిది రూపాయలుగా నిర్ణయించి జీతాలు 3 వేల నుండి 6వేల రూపాయలు పెంచాలని పెరిగిన ధరలకు అనుగుణంగా



కూరగాయల బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు మెస్ చార్జీలు, జీతాలు చెల్లించాలని స్కూళ్లలో హెడ్మాస్టర్లు అధికారుల వేధింపులు ఆపాలని కోరారు.గ్యాస్ వంట పాత్రలు మంచినీటి సౌకర్యాన్ని ప్రభుత్వమే కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, కార్యదర్శి శ్రీనివాస్, జి. కిషన్, జి. అశ్విని, శైలజ, జంగమ్మ, అండాలు, రజని, కళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆటలపోటీలు



కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 23 ) : కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం ఆటల పోటీలు నిర్వహించారు. గణతంత్ర్యదినోత్సవ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ముగ్గులు, కబడ్డి, వాలీబాల్, కోకో,షార్ట్పుట్, హైజంప్, లాంగ్జంప్ ఇలాంటి పోటీలు మరెన్నో నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వీతీయ బహుమతులు అందజేయడం జరుగుతుందని పాఠశాల ప్రదానోపాద్యాయులు చెన్నారెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యం సాధించాలని పెర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విధ్యను అభసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటి స్వాములు, ప్రసన్నకుమారి, రంగారెడ్డి, శివకుమార్, రమేష్కుమార్, కఫిజాబేగమ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

## నేడు పీపుల్స్ ఆధ్వర్యంలో ఉచిత సంతాన సాఫల్యత శిబిరం ఏర్పాటు

### ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:30 వరకు:డాక్టర్ భాస్కర్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 23): యాచారం మండల పరిధిలో మాల్ సమీపంలో సాగర్ రహదారి పక్కనే ఉన్న పీవుల్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో సంతానం లేని వారికి ఉచితంగా సంతాన సాఫల్యత శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పీవుల్స్ ఆసుపత్రి డైరెక్టర్ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంతానం లేని వారు బాధపడకూడదు అని ఈ సందర్భంగా మాట్లాడారు. . ద్వారా సంతాన సాఫల్యతను పొందవచ్చని అన్నారు. గైనకాలజిస్ట్ డాక్టర్ ఐశ్వర్య నూవుర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని.. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2:30 వరకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. సంతానం లేని వారు సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వినోద్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహాయంతో సేవాలాల్ ఆలయం వద్ద బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 22 ) ఆమనగల్లు పట్టణ సమీపంలో హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్కన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవలల్ మహారాజ్ దేవాలయ స్థలంలో మేడిగడ్డ తండా కు చెందిన ఇస్లావత్ మల్లేష్, రాజ్ కుమార్, నేనావత్ రమేష్ లు కలిసి దేవాలయం ఆవరణలో ఆలయ నిర్మాణం కోసం.. భక్తుల సౌకర్యార్థం సొంతగా డబ్బులు వేచించి బోర్ డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దశరథ్ నాయక్, రవీందర్ నాయక్, హేమ నాయక్, రాములు, పాండు, శంకర్, కిషన్, జయరాం, నందు రాథోడ్, రాజేష్, లక్ష్మణ్, మహిపాల్ తాండ ల పెద్దలు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యాపారంలో నైపుణ్యం పెంపొందించుకోవాలి



చేవెళ్ల, మేజర్న్యూస్(జనవరి 23) :విద్యార్థులు చదువుతో పాటు వ్యాపార నైపుణ్యం పెంపొందించుకోవాలని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కంచనలత అన్నారు. మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పుడ్పెస్టివల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు రకాల వంటకాలు, తినుబండారాలు తయారు చేసి ప్రదర్శించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... చదువుతోపాటు వ్యాపార రంగాల్లో కూడా విద్యార్థులకు పుడ్పెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఈడీపీ సెల్ కన్వీనర్ ఆర్.వైష్టవి, అధ్యాపకులు అనురాధ, రూప, రవీంద్రన్, జ్యోతి, షేక్ మహబూబ్, రవీందర్, రాగిణి, స్వర్ణలత, సతీష్, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, శకుంతల, వీరేశం, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సమాజంలో పత్రిక రంగం ఎంతో గొప్పవి, విలువైనవి

- కేశంపేట్ మాజీ జడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు
- సూర్య దినపత్రిక రంగారెడ్డి జిల్లా 2024 క్యాలెండర్ ఆవిష్కరణ



కేశంపేట్, మేజర్, న్యూస్ ( జనవరి 23): సమాజంలో సమాచారం, పత్రికారంగం, ఎంతో విలువైనవి , గొప్పవి, ముఖ్యమైనవి అని కేశంపేట్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగరావు అన్నారు. మంగళవారం షాద్ నగర్ లో సూర్య దినపత్రిక రంగారెడ్డి జిల్లా క్యాలెండర్ (2024 సంవత్సరం) ఆవిష్కరించారు. మాట్లాడుతూ... సమాజంలో ఎంతో విలువైన సమాచారం అందిస్తున్న దినపత్రికలు ఎంతో గొప్పవి ఎంతో విలువైనవని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వార్తలను తెలియపరుస్తూ.. మంచి సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్టులకు సూర్య పత్రిక యజమాన్యం కు రంగారెడ్డి జిల్లా, షాద్ నగర్ నియోజకవర్గంలోని సూర్య దినపత్రిక ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ జెడ్పిటిసి పల్లె నర్సింగ్ రావు ఎం సుధాకర్ కొండారెడ్డిపల్లి, బాలరాజ్ జర్నలిస్టు దర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడవెల్లిలో శ్రీరాముని శోభాయాత్ర



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 23): గుమ్మడవెల్లి గ్రామంలో అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట లో భాగంగా ప్రదీప్ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంత్రం స్వామివారి శోభాయాత్ర భజన కీర్తనలతో చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌర ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను ముక్తకంఠంతో ఖండించాలి

**- నల్ల చట్టాలు అమలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు.. - రంగారెడ్డి జిల్లా తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 23 )కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తూ గత రెండు సంవత్సరాల క్రితం తీసుకొచ్చిన నల్ల చట్టాల రద్దు ఓ నాటకమని రంగారెడ్డి జిల్లా తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బి. మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకురావడం జరిగింది అందుకు వ్యతిరేకంగా ఒక్క సంవత్సరం పాటు పెద్ద ఎత్తున రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు నల్ల చట్టాలను రద్దు చేయాలని దీక్షలు ధర్నాలు చేయడం జరిగిందనీ దాదావు 700 మంది రైతులు మృాఎతి చెందారు అనిగుర్తు చేశారు. ఉవ్వెత్తున జరిగిన రైతాంగ పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నల్ల చట్టాలను ఉపసంహరించుకుంటామని పార్లమెంటులో బిల్లు పెడతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి బిజెపి ప్రభుత్వం ఇప్పటివరకు దొంకదారిన నల్ల చట్టాలను అమలు చేసే ప్రయత్నం చేస్తుందనీ ఆరోపించారు. విద్యుత్ సంస్కరణలు సహకార వ్యవస్థ మార్కెటింగ్ వ్యవస్థ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడానికి పెద్ద ఎత్తున కుట్ర జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కుట్రలు కొనసాగుతున్నాయి గత సంవత్సరం రైతు వ్యవసాయ కార్మిక సంఘాల వామపక్ష ప్రజా సంఘాలు ఇతర సంఘాల ఆధ్వర్యంలో జనవరి 26న పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందనీ కేంద్రంలో ఉన్న రైతు వ్యవసాయ కార్మిక వ్యతిరేక బిజెపి ప్రభుత్వము ఇప్పటికీ నల్ల చట్టాలను రద్దు చేయలేదు ప్రస్తుతము మతోన్మాద శక్తులు రాముని పేరుతో మోసం చెయ్యడానికి పెద్ద ఎత్తున కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకపోగా నిత్యవసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున పెంచి ప్రజలపై భారాలు మోవుతున్నారు రైతులు పండించిన పంటలకు ఇప్పటివరకు మద్దతు ధర ప్రకటించలేదు ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్య చేస్తూ యంత్రాలను ప్రవేశ పెట్టుతున్నారు అనేక సంవత్సరాలుగా కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఆమనగల్లు పట్టణములో ఈనెల 25 జరిగే ట్రాక్టర్ ర్యాలీకి రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు రైతు చట్టాలను వ్యతిరేకించే రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామకృాఎష్ణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కానుగుల వెంకటయ్య, జల్లెల్ల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్: స్వతంత్ర సమరయోధులు ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని ప్రతిభ డిగ్రీ కళాశాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో ప్రతిభ కళాశాల్లో చైర్మన్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన మహనీయులనీ కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సమాజ మార్పుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) ః ఆదర్శ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చేవెళ్ల మండల ఎంఈవో అక్బర్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్‌పాషా అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ చేవెళ్ల మండల శాఖ రూపొందించిన క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవో ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్షుడు దయానంద్, ప్రధాన కార్యదర్శి శివానందం, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ, జిల్లా కార్యదర్శులు అంజయ్య, మొగులయ్య, మండల గౌరవ అధ్యక్షులు శంకరయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీరత్న, మొహరున్నీసా, షహజాది, మమత, సుధా, సునీత, సుమిత్ర, శ్రీలక్ష్మి, పద్మ, రంగయ్య, శైలజా, లక్ష్మి తదితరులు ఉన్నారు.

# తుక్కుగూడలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): భారతావని పరాయి పాలనలో నలిగిపోతు భారతీయులందరూ బానిసలుగా ఉన్న రోజుల్లో భారత మాత సంకెళ్లు తృణ ప్రాణంగా తెంచడానికి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ కౌన్సిలర్‌తో కలసి పూలమాల వేసి ఘనంగా వివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ.... భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను నాశనం చేసి ఇక్కడ ఉన్న అపారమైన సంపదని దోచుకొని వెళ్లిన బ్రిటిష్ వాడిని తరిమి కొట్టడానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేతృత్వం లో ఆజాద్ హింద్ పోజ్ అనే దళాన్ని స్వతంత్ర ఆర్మీని ఇండియా కరెన్సీని ఏర్పాటు చేసి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఒక యోధుని కథ నేటి సమాజం యువతకు పూర్తిగా నిలవాలి బ్రిటిష్ ఎంతోమంది భారతీయులని ఊచకోత కోసి ఉరితీసి అడుగడుగునా ఆడపడుచుల మానాలనుకుంటున్న రోజులలో స్వతంత్ర స్వతంత్ర కాంక్షలు భారత దేశమంతటా వ్యాప్తి చెంది ప్రపంచ దేశాలకు బ్రిటిష్ వారు చేస్తూ దోపిడీ దౌర్జన్యాల బ్రిటిష్ వ్యతిరేక దేశాలతో సంబంధాలు ఏర్పాటు చేసుకుని 1946లో లక్ష దీపులో తివర్ణ పతాకం ఎగరవేసి బ్రిటిష్ వారిపై యుద్ధం ప్రకటించిన మహాయోధుడు అఖండ భారతదేశం లక్ష్యంగా చేసిన పోరాటం ఆయనదని అన్నారు. ఈ కార్యక్రమంలో



కౌన్సిలర్‌రాజమౌనీ రాజు ముదిరాజు, మున్సిపాలిటీ నివాసులు సుధాకర్ దయానంద్ గౌడ్ , జగదీశ్వర్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగాకుండా చూడాలి

**ఎంపీపీ సునితాఆంధ్యనాయక్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 23): ప్రతి ఒక్కరూ బాధ్యతగా బాల్య వివిహాలు జరగాకుండా చూడాలని ఎంపీపీ సునితాఆంధ్యనాయక్ అన్నారు. మంగళవారం ఎన్‌డి తండా గ్రామంలో సర్పంచ్ మేఘవత్ రాజు నాయక్‌తో కలసి జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునితా మాట్లాడుతూ... ఆడ పిల్లలను బతక నిద్దామని, వారి కళ్ల పై వారిని ఎదగనిద్దామని అన్నారు. భ్రూణ హత్యలను ,బాల్యవివాహహాలను పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే పెళ్లిలు చేయాలని అన్నారు. ప్రతి అడ పిల్ల వారి భవిష్యత్‌కు బంగారు బాటాలు వేయాలని తెలిపారు. బేటి బచావో బేటి పడవో నినాదంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కాలని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారికి ఉయ్యాల కార్యక్రమం, గర్భవతులకు,ఆడ పిల్ల కన్న తల్లులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , షబానా, సూపర్‌వైజర్ విద్యావతి,శిరిష్, టీచార్లు పాల్గొన్నారు.

# మహా అద్భుతం అయోధ్య రామ మందిరం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 23)ః అయోధ్య రామ మందిరం మహా అధ్భుతంగా ఉందని బజరంగదల్ నాయకులు అన్నారు. 500 సంవత్సరాలుగా పోరాడి విజయం సాధించిన అయోధ్య రామ మందిరం నిర్మాణ విగ్రహ ప్రతిష్టాపనకు వెళ్లిన షెక్‌పేట, గండిపేట మండల నాయకులు వినేష్‌బాబు, దీపక్, శశాంక్, శివరాజ్, శివకుమార్, సుమితసింగ్, ఉప్పల్ స్వామి మహేందర్ తదితరులు వెళ్లి దర్శనం చేసుకున్నారు.

# మణికొండలో బడ్జెట్ రివ్యూ మీటింగ్...



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 23)ః మణికొండ మున్సిపల్‌లోని కార్యాలయంలో మంగళవారం అదనపు కలెక్టర్ ఐఎఎస్ ప్రతిమ సింగ్, బడ్జెట్ రివ్యూ మీటింగ్‌కి హజరయ్యారు. ఈ సందర్భంగా అంచనా బడ్జెట్‌లో పద్దుల వారీగా పరిశీలించారు. అదేవిధంగా కమిషనర్ పాల్గుణ కుమార్‌కి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ. దివ్యజ్యోతి, మేనేజర్ బిఎన్‌కె రమేష్, టిపిఎస్ మణిహారిక, జెఎఓ వీరస్వామి, ఈఈ. సంపత్ తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 23) : అయోధ్య రామమందిరంలో నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఇంద్రానగర్ కాలనీలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీ. శివకుమార్, కాలనీవాసుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని చేపట్టారు.

## ఖాకీ యూనిఫారం ధరించిన ప్రతి ఒక్కరూ

# పోలీస్ కుటుంబంలో సభ్యులే...

★జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి
★ఏఆర్ పోలీస్ అధికారులకు మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి



వైద్య శిభిరాన్ని సందర్శించిన ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి23)ః ఖాకీ యూనిఫారం ధరించిన ప్రతి ఒక్కరూ పోలీస్ కుటుంబంలో సభ్యులేనని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఏఆర్ పోలీస్ అధికారులకు నిర్వహించిన మొబిలైజేషన్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా ఆర్మ్‌డ్ పోలీస్ అధికారులలో నూతన ఉత్తేజం తీసుకోరావడం కొరకు పోలీస్ ప్రాథమిక శిక్షణలో ఇచ్చినటువంటి శిక్షణను, నిర్వర్తించాల్సిన విధులలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా, పోలీస్ మాన్యువల్‌లో ఉన్న విధంగా తమ కర్తవ్య విధులను నిర్వహించడం కొరకు మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం ద్వారా ఏఆర్ పోలీస్ అధికారులకు 15 రోజుల పాటుగా ప్రతి సంవత్సరం శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులకు ప్రాథమిక శిక్షణ (బేసిక్ ట్రైనింగ్) లో శిక్షణ ఇచ్చినటువంటి పరేడ్, ఫైరింగ్, లాఠీ డ్రిల్, మబ్ ఆపరేషన్ డ్రిల్, ఇండోర్ తరగతులు మొదలగు అంశాల పట్ల మళ్ళీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ఖాకీ యూనిఫారం దరించిన ప్రతి ఒక్కరం పోలీస్ కుటుంబంలో సభ్యులమే, ఖాకీ యూనిఫారం దరించిన ప్రతి ఒక్కరూ నీట్ టర్న్ ఔట్‌తో క్రమశిక్షణనాతో విధులలో పాల్గొనాలన్నారు. పోలీస్ అధికారులు అందరు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమం ద్వారా విధులకు సంబంధించి మరిన్ని విషయాలను మరొకసారి క్లుప్తంగా నేర్చుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి యొక్క పోలీస్ అధికారి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శాంతి భద్రతలో అత్యుత్తమ పాత్ర పోషించాలని, విధులు,ఆరోగ్యంతో పాటుగా కుటుం బాన్ని కూడా క్రమశిక్షణతో, బాధ్యతతో చూసుకోవాలని, మంచి సమాజ స్థాపనలో కుటుంబాల పాత్ర చాలా ముఖ్యం అని, ఏదైనా సమస్యలుంటే ఎప్పుడైనా పోలీస్ అధికారులకు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,ఏఆర్ డీయస్పీ వీరేష్ గారు,ఎఓ జోతిర్మనీ,ఆర్ ఐలు సూరపు నాయుడు, అంజాత్ పాషా,ఎస్బీ సీఐ డివిపి.రాజు గారు,డిసిఆర్‌బి సీఐ వెంకటేశం,ఆర్ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి

- ముజాహిద్ పూర్ అంటే ప్రత్యేక అభిమానం
- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- ముజాహిద్ పూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీ ప్రారంభం



ముజాహిద్ పూర్‌లో నూతన గ్రామపంచాయతీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.



కుల్కచర్ల/కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పరిగి శాసనసభ్యుడు రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ లక్ష్మి ఆనంద్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని చెప్పారు. పల్లెలను అభివృద్ధి దిశగా సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. దేశంలో అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఉంచేందుకు ప్రభుత్వం ఎరలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు మేలైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం ఎంతో గాను కృషి చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంటు, స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఓ తరుణ్ కుమార్, ఎంపిపి సత్య హరిశ్చంద్ర, ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ కరీం, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు శివరాం నాయక్, రవీందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, చౌడపూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, ఎంఈఓ హబీబ్ అహ్మద్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## కర సేవకులకు సన్మానం నా అదృష్టం: ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (జనవరి, 23):

అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం కర సేవకులను మేడ్చల్ కాంటెస్ట్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామ జన్మభూమి విముక్తి కోసం జరిగిన వందల సంవత్సరాల పోరాటం తర్వాత 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆమోదించిందని. శ్రీరాముడు పుట్టిన అయోధ్య జన్మభూమి స్థలంలో భవ్యమైన మందిరంపై అక్రమంగా బాబర్ అనే విదేశీయుడు మందిరాన్ని కూలగొట్టి గుమ్మటాలను నిర్మించాడు ఆ కట్టడాన్నీ తొలగించడానికి 1992 డిసెంబర్ 6 తేదీ నాడు దేశవ్యాప్తంగా కర సేవకులను రమ్మని పిలుపునివ్వడంతో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కుటుంబాలను వదిలిపెట్టి సొంత ఖర్చులతో వ్యయప్రయాసలకు ఓర్చుకుని వెళ్లిన కర సేవకులను సన్మానించడం అభినందనీయమని. దేశ ప్రజల యొక్క కల నెరవేరిన సందర్భంగా ఈరోజు సేవకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించమన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః కుల్కచర్ల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ముజాహిద్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు త్రాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని, పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించాలంటూ ప్రధానోపాధ్యాయుడు రాములు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం



విరాళం అందిస్తున్న పూర్వ విద్యార్థులు.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని 2000-2001 పదవ తరగతి మిత్ర బృందం జనవరి 26 గణతంత్ర దినోత్సవనీ పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడలకు 5000 రూపాయలను, బాలికల పాఠశాలకు 4000 రూపాయలను అదే పాఠశాలలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటయ్యకు 1000 రూపాయలను, ప్రాథమిక ఉన్నత పాఠశాలకు 2000 రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చదువుకున్న పాఠశాలకు విరాళం అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనువాస్, నాగని ఆంజనేయులు, విఠల్,కృష్ణయ్య, మహిపాల్ చెన్నకేశవులు, హబీబ్, పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పోచారం ఐటీ కారిడార్ ఎస్‌ఎచ్‌ఓ రాజును

### మర్యాద పూర్వకంగా కలసిన ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి శివాజీ నాయక్



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 23) : పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టిన బి. రాజును ఎన్ఎస్ యుఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు పాద రక్షలు, దుప్పట్లు పంపిణీ

### దాతలను అభినందించిన చైర్మన్ చంద్రా రెడ్డి



కీసర,మేజర్ న్యూస్(జనవరి,23):విశ్వాసి సంగతి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలలో చిన్నారులకు నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పాద రక్షలు, దుప్పట్లు,చాపలు పంపిణీ చేశారు. అనంతరం కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ... ప్రాథమిక పాఠశాలలకు 324 కిట్‌లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు 900 కిట్లను అందించిన విశ్వాసి సంగతి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్ర కుమార్, మున్సిపల్ మేనేజర్ కె చంద్రశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యాచారంలో బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

- అధికారులతో సమావేశం • ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్ (జనవరి 23): యాచారం మండలం 2024 – 25 సంవత్సరవు బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతనతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని ఆర్థిక వనరుల పైన ప్రాంత అభివృాఎద్ధి పైన సమీక్ష నిర్వహించారు. మండల అధికారులతో పాటు గ్రామ సెక్రటరీలు ఆర్థిక బడ్జెట్ పైన అంచనాలు తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి. ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంపీ ఓ ఉమారాని. తాసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి. డిటి కీర్తిసాగర్. ఆర్ ఐ రామకృాఎష్ణ. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతాయి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య



బహుమతి ప్రదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

కొందుర్గు, మేజర్ న్యూస్ (జనవరి 23) : క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కొందుర్గు ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండు ఫైనల్ జట్టులు పోటిపడ్డాయి. ఈ టోర్నమెంట్ పోటీలలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.30,000, ద్వీతియ బహుమతి రూ.20,000 లు మాజీ ఎమ్మెల్యే అంజయ్య చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... క్రీడల వల్ల మానసిక, శారీరక ఉల్లాసం, ఎముకల దృఢత్వం పెంపొందుతుందని తెలిపారు. గ్రామీణ క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని అన్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణివచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపిపి రాజేష్‌పటేల్, శ్రీదర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదగిరి, శ్రీను, సుకుర్, రెడ్డినర్సిములు దర్గా రాంచెంద్రయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గోన్నారు.

## పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం



విద్యార్థులకు షూ పంపిణీ చేస్తున్న దాత

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 23) ః పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని కమ్మెట గ్రామ సర్పంచ్ తులసీరాజు అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన అంజన్‌కుమార్‌గౌడ్ తన సొంత డబ్బులతో విద్యార్థులకు ఉచితంగా షూ అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు దాతలు ముందుకు వచ్చి చేయూతానివ్వాలన్నారు. మరింత మంది దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవ్‌గౌడ్, సురేందర్‌గౌడ్, దర్శన్‌గౌడ్, శేఖర్‌గౌడ్, విష్ణువర్ధన్‌గౌడ్, రామకృష్ణ, జంగయ్య, విద్యాకమిటీ చైర్మెన్లు పాండు, అంజి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# హరితహారం మొక్కలు ఏమయ్యాయి?

- వందల సంఖ్యలో మొక్కలు నాటితే....
- పదుల సంఖ్యలో కూడా కనిపించని వైనం...!
- స్పష్టంగా కనిపిస్తున్న అధికారుల నిర్లక్ష్యం




శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 23) : పచ్చదనం పెంపొందించే దిశగా గత ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కానీ హరితహారం సంరక్షణలో అధికారుల నిర్లక్ష్యంతో నేడు నాటిన మొక్కలు కనుమరుగవుతున్నాయి. వివరాల్లోకి వెళితే...... మూడు చింతలపల్లి మండలం, ముడు చింతలపల్లి గ్రామంలో హరితహారం మొక్కలు 750 కి పైగా ప్రధాన రోడ్డుకు ఇరు వైపుల నాటారు. పంచాయతీ కార్యదర్శి, పాలక వర్గం నిర్లక్ష్యం కారణంగా నాటిన మొక్కలు నేడు కనుమరుగయ్యాయి. ట్రీ గార్డులు, ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా వేల సంఖ్యలో నాటిన మొక్కలు నేడు పదుల సంఖ్యలో కూడా లేకపోవడం గమనార్హం. గత ప్రభుత్వం లక్షల ఖర్చు





చేసి హరితహారం మొక్కలు నాటితే, అధికారులు మాత్రం వాటిని సంరక్షించడంలో ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం తో ప్రజల సొమ్ము వృధా అవుతుందని గ్రామస్తులకు పేర్కొంటున్నారు. హరితహారం మొక్కలపై నిర్లక్ష్యం చూపే అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇదే విషయమై ఎంపీడీవో వత్సలదేవిని వివరణ కోరగా కనుమరుగైన హరితహారం మొక్కలపై విచారణ చేయిస్తానని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

### తూంకుంటలో ఘనంగా సుభాష్ చంద్రబోస్

## 126వ జయంతి వేడుకలు



శామీర్పేట, మేజర్ న్యూస్ (జనవరి 23): తుంకుంటలో స్వాతంత్ర సమర యోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126 వ, జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తూంకుంట మున్సిపల్ పరిధిలోని పోతాయిపల్లిలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తిగుళ్ళ మురళి గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ..... స్వాతంత్ర పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటిష్ వాళ్లకు ఎదురు తిరిగి ప్రాణాలు సైతం అర్పించిన మహనీయుని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి తిగుళ్ళ దర్శన్ గౌడ్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గూడూరు మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పెండం లక్ష్మీనారాయణ, మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ చిర్రబోయిన రాంచందర్ యాదవ్, 1 వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ పుత్ భరత్ సింగ్,15 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో నలుగురు ఎస్ఐల బదిలీ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి23): వికారాబాద్ జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. తాండూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై గా పనిచేస్తున్న రావూఫ్ ను బొంరాస్‌పేట ఎస్సైగా బదిలీ చేశారు.బొంరాస్‌పేట్ ఎస్సైగా పనిచేసిన పి.శంకర్ ను తాండూర్ ఎస్ఐ గా బదిలీ చేశారు.ఎస్పీ కార్యాలయంలో వెయిటింగ్‌లో ఉన్న ఎస్ఐ శ్రీశైలం యాదవ్‌ను దౌల్తాబాద్ ఎస్ఐగా బదిలీ చేశారు.దౌల్తాబాద్ ఎస్ఐ గా పనిచేస్తున్న రమేష్ ను వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలోని వీఆర్‌కు బదిలీ చేశారు.

## దత్తత తీసుకున్న పిల్లలను మంచిగా చూసుకోవాలి

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి23):దత్తత ద్వారా తీసుకున్న పిల్లల ఆలన పాలన బాగా చూసుకొని వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శిశు గృహ ద్వారా నిర్వహించిన దత్తత కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దంపతులకు పిల్లలను దత్తత ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చట్టబద్ధంగా దత్తత తీసుకున్న పిల్లల ఆలన పాలనతో పాటు వారికి మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు. పిల్లలు ఇద్దరి సంపదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి లలితా కుమారి,శిశుగృహ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



దత్తత తీసుకుంటున్న వారికి పిల్లలను అప్పజెప్పుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

## మురుగు కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం



పరిగి రూరల్, మేజర్ న్యూస్ ( జనవరి 23)ః మురుగు కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పరిగి మండల పరిధిలోని మిట్ట కోడూరు గ్రామ సమీపంలోని మురుగు కాల్వలో ఓ వ్యక్తి మృతదేహం లభ్యం అయ్యింది. ఇట్టి విషయాన్ని గమనించిన కొందరు గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటికి తీసి చూడగా మిట్టకోడూరు గ్రామానికి చెందిన బైండ్ల ఎల్లయ్యగా గుర్తించారు. ఇట్టి విషయాన్ని కుటుంబ సభ్యులు బైండ్ల ఎల్లయ్య భార్య తెలిపిన వివరాల ప్రకారం... గత మూడు రోజుల క్రితం బయటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన తన భర్త తిరిగి రాకపోవడంతో బంధువులకు ఫోన్ చేసి అడిగిన ఆచూకి దొరకలేదు. తీరా శవమై కనిపించాడని కన్నీరుమున్నారైనారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

# తీర్మానాల విషయంపై అల్లాపూర్ పంచాయతీలో డీఎల్పీవో విచారణ

- సమావేశాలు పెట్టక పోవడంపై కార్యదర్శి, మండల పంచాయతీ అధికారిపై అసహనం
- సమావేశాలు జరుపుకోవాలని పాలకవర్గానికి ఆదేశం



తాండూరు మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీలో తీర్మానాల విషయంపై -పంచాయతీ కార్యదర్శి భవానిని ప్రశ్నిస్తున్న డీఎల్పీవో శంకర్నాయక్

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః గ్రామ పంచాయతీల్లో ప్రతినెలా పాలకవర్గం సభ్యులు సమావేశం నిర్వహించుకోవాలని, అలాంట ప్పుడే గ్రామం అభివృద్ధి చెందుతుందని తాండూరు డీఎల్పీవో శంకర్ నాయక్ పాలకవర్గాన్ని ఆదేశించారు. మంగళవారం తాండూరు మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీలో సమావేశాలు నిర్వహించకపోవడం గ్రామాభివృద్ధికి తీర్మానాలు ఇవ్వడం లేదని కొంతవ ంది వార్డు సభ్యుల ఫిర్యాదు మేరకు డీఎల్పీవో శంకర్నాయక్, మండల పంచాయతీ అధికారి రతన్సింగ్తో కలిసి సమీక్షించారు. ప్రతినెలా గ్రామపంచాయతీలో సమావేశాలు నిర్వహించి పాలకవర్గం సభ్యులంతా కలిసి అభివృద్ధి పనులపై తీర్మానాలు చేయాల్సి ఉండగా, ఇవేమీ చేయడం లేదని తమ విచారణలో తేలిందన్నారు. ఈ విషయంపై ఎందుకు సమావేశాలు నిర్వహించడం లేదు, స ర్పంచ్, వారు సభ్యులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా అని పంచాయతీ కార్యదర్శి భవానీని ప్రశ్నించారు. గత సంవత్సరం అ క్టోబర్, నవంబర్ నెలలో సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఎందుకు నిర్వహించలేదని ఆమెపై అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జనవరి 12న సమావేశం నిర్వహించినప్ప టికీ సర్పంచ్ నందిని, ఉపసర్పంచ్ చెన్నప్ప, వార్డు సభ్యుల సంతకాలు ఎందు కు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇలాంటప్పుడు గ్రామం ఎలా అభివృద్ధి చెందుతుందని వారిపై అసహనం వ్యక్తం చేశారు. మండల పంచాయతీ అధికారి రతన్సింగ్ను కూడా మీరెందుకు పర్యవేక్షించడం లేదని, అలాంటప్పుడు మీపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వార్డు సభ్యులకు సమావేశం ఉందని నోటీసు ఇచ్చి రాకుంటే మూడు నెలల తర్వాత వారిని పదవి -నుంచి తొలగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. మహిళా వార్డు సభ్యులైతే ఆరు నెలలు సమావేశానికి రాకుంటే వారిని పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం తొలగిస్తామన్నారు. అనంతరం గ్రామపంచాయతీల రికార్డులను పరిశీలించగా, రూ.18లక్షల 700, 70లు ఉన ట్లు గుర్తించారు. ప్రతినెలా సమావేశాలు నిర్వహించాలని సభ్యులను ఆదేశించారు. గ్రామంలో అభివృద్ధి పనులపై వార్డు సభ్యులు శామప్ప, సునిత, యశోధ, తిరుపతిగౌడ్లతో తీర్మానంపై సమీక్షించారు. అయితే తమ గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీలో అభి వృద్ధి పనులు చేపట్టేందుకు 2022లో రూ.8లక్షలకు సంబంధించి తీర్మానం చేసినప్పటికీ పనులు చేయలేకపోయారని, వార్డు సభ ?యుడు శామప్ప డీఎల్పీవో ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రికార్డుల్లో తమ సంతకాలు కూడా సక్రమంగా లేవని, కొన్ని సంతకాలు వారే చేసుకున్నారని డీఎల్పీవో ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే రికార్డుల్లో తమ సంతకాలు కూడా సక్రమంగా లేవని, కొన్ని సంతకాలు వారే చేసుకున్నారని డీఎల్పీవో ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే వారి సంతకాలను క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పటికైనా గ్రామాభివృద్ధి కోసం సమావేశాలు నిర్వహించుకుని అభివృద్ధి చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఆదాయ వ్యయ రికార్డులను పరిశీలించారు. గతంలో ఏయే పనులకు తీర్మానాలు చేశారు. మినిట్స్ బుక్ ఏ విధంగా రాశారు, గ్రామంలో జనాభా ఎంత ఉంది అనే విషయాలపై పంచాయతీ కార్యదర్శి భవానిని అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, లేకపోతే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# విద్య, ఉద్యోగ, వైద్య రంగాల అభివృద్దే లక్ష్యం

## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి



జాబ్ మేళా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 23)ః పరిగి నియోజక వర్గంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు, రోగులకు వైద్యం, పేదవారికి విద్యా ఈ మూడు రంగాలను అభివృద్ధి పర్చడమే నా లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళ వారం పరిగి పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (నం1)లో రంగా రెడ్డి జిల్లా ప్రాంతీయ అధికారి భవాని ఆధ్వర్యంలో 50 కంపనిలతో 6500 మంది ఉద్యోగాలు కల్పించుటకు ఉద్యోగ మేల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు...రాష్ట్రం తెచుకున్నదే నిధులు నీళ్లు నియామకాల కోసం అని ఇక నుంచి ఎక్కడ ఉద్యోగాలు ఉన్నా పరిగి ప్రాంత నిరుద్యోగులకు అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. అంతర్జాతీయ రంగాలలో విస్తరించిన కంపనీలు కూడా ఇక్కడికి వొచ్చి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. జాబ్ మేళా కు భారీ స్పందన వచ్చిందని ఇకపై నిరుద్యోగులకు అండగా ఉంటూ ఎక్కడ ఖాళీలు ఉన్న, ఇతర కంపెనీలతో మాట్లాడి నియోజక వర్గంలో నిరుద్యోగం లేకుండా చేయాలనేదే ఏకైక లక్ష్యమన్నారు.



జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన యువతికి నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

# తాండూరు టౌన్ ఎస్ఐగా శంకర్ నియామకం

## ఇక్కడి ఎస్ఐ అబ్దుల్ రహూఫ్ బదిలీ

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 23)ః తాండూరు టౌన్ ఎస్ఐగా శంకర్కు పోస్టింగ్ ఇచ్చారు. బొమ్రాస్ పెట్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న శంకర్కు తాండూరు టౌన్లో పోస్టింగ్ ఇచ్చి ఇక్కడ ఎస్ఐగా ఉన్నా అబ్దుల్ రాహూఫ్ను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ కోటి రెడ్డి మంగళవారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా నలుగురు ఎస్ ఇ లను జిల్లా ఎస్పీ కోటి రెడ్డి బదిలీ చేశారు.

# బూత్ లెవల్ అధికారులతో సమీక్షా సమావేశం

## ఓటరు జాబితా సవరణపై సలహాలు, సూచనలు చేసిన తహసీల్దార్



బూత్ లెవల్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ బీ.విజయ్కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 23): ఓటరు జాబితా సవరణపై తహసీల్దార్ బీ.విజయ్కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బీ.విజయ్కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్ల తొలగింపు, గ్రామాల నుంచి శాశ్వతంగా వెళ్లిపోయిన వారిని గుర్తించి తొలగించడం, ఓటరు చిరునామా సవరణ తదితర అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. సమావేశంలో డిప్యూటి తహసీల్దార్ సురేశ్, ఆర్ఐలు శృతి, రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# తాండూరులో నేతాజీకి నివాళులు అర్పించిన డాక్టర్ సంపత్ కుమార్

- యువతకు ఆదర్శం నేతాజీ
- డాక్టర్ సంపత్ వెల్లడి



నేతాజీకి పూలమాలలు వేస్తున్న డాక్టర్ సంపత్

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 23)ః నేతాజీ సుభాష్ చంద్ర బోస్ యువతకు ఆదర్శం అని ప్రతి ఒక్కరూ అయన అడుగు జాడల్లో నడావాలి అని తాండూరు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డాక్టర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మంగళవారం నాడు తాండూరు లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయుని అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు సుభాష్ చంద్రబోస్ సేవలను అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు వడ్డే శ్రీనివాస్, మల్లికార్జున్, కోటేష్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన దౌల్తాబాద్ కాంగ్రెస్ నాయకులు



సీఎం రేవంత్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 23)ః దౌల్తాబాద్ మండల్ తిమ్మా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నరసింహ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు. దౌల్తాబాద్ మండల పలు సమస్యల గురించి వివరించారు. దానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో సమద్ ఫరూక్. అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ నూతన ఎస్ఐగా వి.శ్రీశైలం



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 23)ః దౌల్తాబాద్ మండల కేంద్రనికి స్థానిక పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ఐగా వి. శ్రీశైలం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ రమేష్ కుమార్ వికారాబాద్ జిల్లాకు బదిలిగా వెళ్లారు. ఎస్ఐగా వి. శ్రీశైలం గతంలో హైదరాబాద్ లోని మీర్పేట్ చాదర్గట్ లో పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దౌల్తాబాద్ మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ స్టేషన్ వచ్చిన ఫిర్యాదుల పట్ల ప్రతి ఫిర్యాదును పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

# తిరుమలలోని శ్రీవారి సన్నిధిలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

★ కుటుంబ సభ్యులతో సిద్ది వినాయకున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కుటుంబం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 23)ః
తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం నాడు తిరుమలలోని శ్రీవారి సన్నిధికి చేరుకున్నారు తన సతీమణి అరుణ తొ పాటు ఇతర కుటుంబ సభ్యుల తొ కలిసి ముందుగా కా నాపకలోని శ్రీ వర సిద్ది వినాయకున్నీ సందర్శించించుకున్నారు నేడు బుదవారం నాడు శ్రీవారిని దర్శించుకుననున్నరు.

# బొంరాస్పేట్ నూతన ఎస్సైగా అబ్దుల్ రవూఫ్



బొంరాస్పేట్, మేజర్ న్యూస్ (జనవరి 23): బొంరాస్పేట్ మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్లో నూతన ఎస్సైగా అబ్దుల్ రవూఫ్ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా బొంరాస్పేట్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శంకర్ తాండూర్కు వెళ్లగా అక్కడ పని చేస్తున్న అబ్దుల్ రవూఫ్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.

# బిజెపిపై మల్లారెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎంపీపీ వైయస్సార్



- అవగాహన లేక జోకర్ మాటలు బ్రోకర్ మాటలను ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తెలుసుకో
- కొడుకు టికెట్టు కోసం ఎంతకైనా దిగజారి మాట్లాడతారు
- గతంలో చంద్రబాబును దేవుడు అన్న తర్వాత పోయింది
- గత ఎన్నికల్లో కెసిఆర్ ను దేవుడు అన్నా తర్వాత పదవిపోయింది
- తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం లక్ష కోట్లు నిధులు మంజూరు చేసింది
- రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీకి నిధులు ఇంకా చాలా వాటికి నిధులు మంజూరు చేసింది కేంద్రం ప్రభుత్వమే
- నియోజకవర్గంలో ఇంకా వెయ్యిలకు పైగా రోడ్లు వేయాల్సి ఉంది ఎన్నికల్లో డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారు
- మల్లారెడ్డి అభివృద్ధి ద్వారా గెలవలేదు
- పార్లమెంటు టికెట్ కోసం సొంత ఏ జండా కోసం ఇంతకైనా తెగిస్తావు
- నియోజకవర్గం ప్రజలను దళిత బంధు,బీసీ బందు, గృహలక్ష్మి డబల్ బెడ్ రూమ్ ఇతర సంక్షేమ పథకాల ఇస్తానని మోసం చేశావు

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 23):
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ పార్లమెంట్ సమావేశంలో బిజెపి పార్టీపై, అయోధ్య అక్షింతలపై మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే మంత్రి మల్లారెడ్డి అనుచిత వ్యాఖ్యలను మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఎంపిపి గారు మాట్లాడుతూ కొడుకు కోసం టికెట్టు కోసం ఎంతకైనా దిగజారి మాట్లాడుతున్నారని గతంలో చంద్రబాబు నాయుడుని దేవుడు అన్న తర్వాత పదవిపోయిందని, ఇప్పుడు కెసిఆర్ ను దేవుడు అని పదవిపోయిందన్నారు. బిజెపిపై అక్షింతలు తప్ప ఏమీ చేయలేదని అనుచితి వ్యాఖ్యలను చేయడం సరికాదన్నారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్లు నిధులు మంజూరు చేసిందని, రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీకి నిధులు ఇంకా చాలా వాటికి నిధులు మంజూరు చేసిందని కేంద్రం నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. అవగాహన లేక జోకర్ మాటలు బ్రోకర్ మాటలను ప్రజలు అన్నీ గమనిస్తున్నారని నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేసావు చెప్పాలన్నారు నియోజకవర్గంలో ఇంకా వెయ్యిలకు పైగా రోడ్లు వేయాల్సి ఉందని నువ్వు ఎన్నికైన తర్వాత అభివృద్ధి జరగలేదన్న దానికి చాలా సంఘటనలు ఉన్నాయని.కండ్లకొయ్యలో కేటీఆర్‌తో శంకుస్థాపన చేసిన ఐటీ హబ్ ఏమైందని ప్రశ్నించారు. నియోజకవర్గం వర్గానికి ఒక్క రూపాయి నిధులు తీసుకురావడంలో విఫలమయ్యావని ఎన్నికల్లో డబ్బులు ఇచ్చి ఓట్లు వేయించుకున్నామని మల్లారెడ్డి అభివృద్ధి ద్వారా గెలవలేదున్నారు.పార్లమెంటు టికెట్ కోసం సొంత ఎజెండా కోసం మాట్లాడు తున్నావని ప్రతి ఒక్కరికి తెలుసా అని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి గురించి గానీ, అయోధ్య రామయ్య గురించి గానీ మాట్లాడే అర్హత లేదని అన్నారు మేడ్చల్ నియోజకవర్గం ప్రజలను కూడా దళిత బంధు పేరుమీద, బీసీ బందు పేరు మీద, మైనారిటీ బందు, డబల్ బెడ్ రూమ్ గృహలక్ష్మి ఇతర సంక్షేమ పథకాలను ప్రజలకు ఇప్పిస్తానని మభ్యపెట్టి మోసం చేశారని మీడియా ద్వారా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ మల్లేష్, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు బసవరాజు గౌడ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు శివ నాయక్, పోచారం ప్రధాన కార్యదర్శి గుండె నరేష్, కృష్ణ గౌడ్, సత్యనారాయణ రెడ్డి, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యంపై నిర్లక్ష్యం-ఎంపీపీ వైయస్సార్

- ఏదులాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయి
- జిల్లాలో గ్రామ పంచాయితీలకు నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు
- పల్లె దౌఖానాలు డాక్టర్ల కొరత
- అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల, ఆయాల కొరత
- అవినీతి అక్రమాలకు పాల్పడిన గాని స్పందన లేదు
- అవినీతి అధికారుల వెనుక బడా నాయకులు హస్తం
- అవినీతి అని ఫిర్యాదు చేస్తే చాలు అధికారుల జోబులోకి డబ్బులు
- ఏదులాబాద్ కార్యదర్శి 75 లక్షలు దోచుకున్న మళ్లీ ఉద్యోగ పదవి
- సభలోనే కలెక్టర్ గౌతమ్ గారికి ఫిర్యాదు
- ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, గ్రామపంచాయతీకి నిధులు చేయాలి
- కరెంటు కోతల వల్ల ప్రజలకు ఇబ్బంది జరగకుండా చూడాలే



ఘట్కేసర్, మేజర్ న్యూస్(జనవరి, 23):
మేడ్చల్ జిల్లా సాధారణ సర్వసభ సమావేశం జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంకి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఐఏఎస్ గారు విచ్చేసారు వారికి రాష్ట్ర ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఫిర్యాదు చేశారు.ఎంపీపీ గారు మాట్లాడుతూ... విద్య,వైద్యం పై నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు ఏదులాబాద్ ఉన్నత పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయి విద్యార్థులకు, ఉపాధ్యాయులు అనేక ఎదుర్కొంటున్నార న్నారు. జిల్లాలో గ్రామ పంచాయితీలకు నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదు గత ప్రభుత్వం గ్రామ పంచాయితీలపై నిధులు ఇవ్వనందున అభివృద్ధికి నోచుకోలేదని గ్రామాల్లో పల్లె దౌఖానాలలో డాక్టర్ల కొరత,అంగన్వాడి కేంద్రాల లో టీచర్ల, ఆయాల కొరత ఉన్న ఇప్పటివరకు ఎవరిని నియమించలేదని. అవినీతి అక్రమాలకు పాల్పడిన గానిపై అధికారుల స్పందన లేదు అవినీతి అధికారుల వెనుక బడా నాయకులు హస్తం ఉందన్నారు.అవినీతి అని ఫిర్యాదు చేస్తే చాలు అధికారుల జోబులోకి డబ్బులు వర్షం కురుస్తుంది అన్నారు.ఏదులా బాద్ కార్యదర్శి 75 లక్షలు దోచుకున్న మళ్లీ ఉద్యోగ పదవి అందజేశారని వీటన్నిటిపై సర్వ సభ సమావేశంలోనే కలెక్టర్ గౌతమ్ గారికి ఫిర్యాదును అందజేశారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ గారు అవినీతి అక్రమార్కులను శిక్షించాలని అధికారులు అవినీతికి పాల్పడితే ఉద్యోగం నుంచి తీసివేయాలని ప్రతి సమస్యపై త్వరగా పరిష్కారం జరపాలని అలాగే కరెంటు కోతల వల్ల ప్రజలకు ఇబ్బంది పడకుండా చూడాలని వచ్చేది విద్యార్థులకు పరీక్షల కాలం కాబట్టి కరెంటు కోతులను లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలకి నిధులు మంజూరు చేయాలి సభ ముఖంగా కోరారు

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా రావిరాల సుదర్శన్ నియామకం

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ దమ్మాయిగుడ సంఘం నూతన అధ్యక్షులుగా రావిరాల సుదర్శన్ నియమితులయ్యారు. ఆదివారం సాయంత్రం దమ్మాయిగూడలోని శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యలయంలో సంఘం సభ్యుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారులు శ్రీరాం జనార్ధన్, మేక సుధాకర్‌ల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

# వీడ్కోలులో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డి



సర్పంచ్‌లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 23)ః సర్పంచుల పదవి కాలం ముగుస్తున్న నేపథ్యంలో మంగళవారం పరిగి కే. ఎన్. ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సర్పంచుల వీడ్కోలు సమావేశంలో పరిగి శాసనసభ్యులు తమన్నాగారి రాంమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే సర్పంచులను శాలువాలతో సన్మానించి అనంతరం మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతి నిధులు ప్రతి ఐదు సంవత్సరాలకు మారడం సహజమని, ఎన్నుకోబడ్డ ప్రతినిధి ప్రజలకు ఎలాంటి సేవలను అందించామనేది ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి నియోజకవర్గ సర్పంచులు,ప్రజా ప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 23)ః వికారాబాద్ జిల్లా,దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ స్కూల్ లో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ తెలంగాణ రాష్ట్ర ఐక్య (ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్)ను ఎంపీపీ అనసూయమ్మ తో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలి

★ డిఎల్ పిఓ అనిత



రికార్డులను పరిశీలిస్తున్న డిఎల్‌పిఓ అనిత.

ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 23)ః గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని డిఎల్ పిఓ అనిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని అంతారం గ్రామపంచాయతీలో ఆమె రికార్డులను పరిశీలించారు.అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటి పన్ను వసూలు,ఆన్లైన్ అప్డేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో సానిటేషన్ పనులు క్రమం తప్పకుండా జరపాలని వీధులన్నీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని తెలిపారు.డిఎస్ఆర్,జిపిడిపిక్రమంగా సరియైన సమయంలో పూర్తి చేసి తాకిదు చేసి సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీఓ షఫీఉల్లాఖాన్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.